TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం



విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 317 | శుక్రవారం 07 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-


# పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు నేరం

▸▸ శారీరకంగా, మానసికంగా క్షోభకు గురి కావద్దు ▸▸ జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత



**జనం వెలుగు, నిజామాబాద్:–** ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారు. అయితే, పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం వారి ప్రగతికి ప్రతిబంధకంగా మారుతోంది. వేధింపులు, దాడులు మహిళల్లో అభద్రతను పెంచి పోటీ ప్రపంచంలో వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. శారీరకంగా, మానసికంగా వారిని క్షోభకు గురి చేస్తున్నారని జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత పేర్కొన్నారు. గురువారం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా, శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా, వారితో అశ్లీల పదజాలం వాడినా, అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా, అశ్లీల చిత్రాలు తీసినా, చూపించినా, శారీరకంగా గాని మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయనీ పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగ సంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, పైవేటు కర్మాగారం, విద్యాసంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్టు, ఎన్‌జివో, సేవలందించే సంస్థ, ఆసుపత్రి లలో మహిళపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్ లో లేదా షీ టీమ్,భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పని పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

### మహిళకు గృహ హింస నుంచి రక్షణ..

గృహ హింస చట్టం ప్రతి మహిళకు గృహ హింస నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టం స్త్రీలను వారి భర్త–భార్య సంబంధాలలో హింస నుండి మాత్రమే కాకుండా, వారు గృహ సంబంధంలో ఉన్న వ్యక్తులతో ఒకే ఇంట్లో నివసించే మహిళలను కూడా రక్షిస్తుంది. ఇది స్త్రీలను వివాహం ద్వారా వారి సంబంధాలలో హింస నుండి రక్షిస్తుంది. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సలహాల కోసం 15100 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో వివిధ ఛాయాచిత్రాలు వీడియోలు భద్రంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫోటోలు వీడియోల ద్వారా సైబర్ నేరగాళ్లు పన్నాగం వేసి మహిళలను వేధిస్తున్నారని వారి ఖాతా నుంచి



డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సైబర్ నేరగాల నుండి వచ్చిన ఫోన్ కాళ్లు ఖాతా నుంచి డబ్బులు కాజేయడం జరిగితే వెంటనే పోలీసులను స్పందించి ఫిర్యాదు చేయాలని వివరించారు. అలాగే ప్రస్తుతం మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని అలా జరగకుండా తమ ఇళ్లలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలని తెలిపారు. ఈ చట్టం స్త్రీలు పని చేసే ప్రదేశాలలో వారిపై లైంగిక వేధింపులను అరికట్టడానికి, అదే సమయంలో ఈ చట్టాన్ని దుర్వినియోగ పరుస్తూ తప్పుడు ఫిర్యాదులను చేయవద్దని కోరారు.

### ఇంటర్నల్ కంప్లెంట్ కమిటీ ఏర్పాటు..

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనిచేసే మహిళలు, పది మంది కాని అంతకంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లయితే అక్కడ ఇంటర్నల్ కంప్లెంట్ కమిటీ (ICC) ఏర్పాటు చేయాలి. ఇంటర్నల్ కమిటి సభ్యుల పేర్లు, సెల్ నెంబర్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలవారి కార్యాలయాల్లో అందరికి కనిపించే విధంగా బోర్డు ఉండాలి. అక్కడ పనిచేసే మహిళ వేధింపులకు గురి అయితే ఆ ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ కమిటి విచారణ జరిపి వారి సర్వీస్ రూల్స్ ప్రకారం చర్య తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి సీపీ సింధు శర్మ,అదనపు డీసీపీ (అడ్మిన్) బాస్వారెడ్డి,ఏసిపి రాజా వెంకటరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# చికెన్ తింటున్నారా ఐతే జాగ్రత్త

## భీంగల్ ప్రజల్లో భయం - కోళ్ల మరణంతో ఆందోళన



**జనంవెలుగు, భీంగల్:–** పట్టణ పరిసర ప్రాంతాల్లో కోళ్లలో వైరస్ విస్తరిస్తుండడంతో వేల సంఖ్యలో కోళ్లు మరణిస్తున్నాయి. ఈ ఘటన స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా చికెన్ వ్యాపారులు, హెూటళ్ల యజమానులు, వినియోగదారులు ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వైరస్ సోకిన కోళ్ల మాంసాన్ని విక్రయించొద్దని స్థానికులు చికెన్ సెంటర్ల యజమానులను కోరుతున్నారు. మార్కెట్‌లో నాణ్యతా ప్రమాణాలు లేకుండా చికెన్ అమ్మితే, అది ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైరస్ బారిన పడిన కోళ్లను భద్రపరిచే చర్యలు తీసుకోకపోవడం, చికెన్ వ్యాపారుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అధికారులకు సమాచారం అందించినప్పటికీ, పరిస్థితిని నియంత్రించేందుకు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల్లో భయాందోళనలు – చికెన్ కొనుగోలు విషయంలో అప్రమత్తతగా ఉండాలి. ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఈ విషయంలో జోక్యం చేసుకుని, వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యమైన చికెన్ విక్రయానికి కఠినమైన నియంత్రణలు విధించడంతో పాటు, వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించేందుకు అధికార యంత్రాంగం ముందుకు రావాలని కోరుతున్నారు.

## పాలకుల నిర్లక్ష్యం వల్లనే చిన్నారులపై కుక్కల దాడి

**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్య వలన అభం శుభం తెలియని చిన్నారులను కుక్కలు వెంబడించి కరవగా ఆ చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆర్మూర్ మున్సిపల్ మాజి చైర్మన్ కంచెట్టి గంగాధర్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఆర్మూర్ మున్సిపల్ కమీషనర్ కు గురువారం చిన్నారులపై జరిగిన కుక్కల దాడి విషయంలో వినతి పత్రాన్ని బిజెపి నాయకులుఇవ్వడం జరిగింది. ఆర్మూర్ పట్టణంలోని యోగేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో చిన్నారులపై కుక్కలు చేసిన దాడిలో చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో నిజామాబాద్ ప్రైవేటు ఆ సుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన అన్నాడు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ పాలక వర్గం అవినీతి ఎలా చేయాలి, ప్రజల సొమ్మును ఎలా దండు కోవాలి స్పెషల్ డ్రైవ్ పేర నిధులు మంజూరు చేసుకుని అక్రమంగా దోచుకుంటు న్నారని ఆయన అన్నాడు. ఆర్మూర్ లో గల కుక్కల బెడదను, కోతుల బెడదను, దోమల బెడదను మున్సిపల్ కమీషనర్ నివారించాలని ఒక వేళ ఈ సమస్యలను నివారించలేని పరిస్థితిలో ఉంటే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని రాజకీయాలలోకి రావాలని కమీషనర్ కు ఆయన హితువు పలికాడు. కుక్కల దాడికి గురైన చిన్నారుల చికిత్సకు మున్సిప ల్ కమీషనర్ బాధ్యత వహించి నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, మాజి కౌన్సిలర్ బ్యావత్ సాయి, విజయానంద్, జాకీర్దార్ శీను, పాను శీను, గుగులోతు తిరు పతి నాయక్, ఆరె రాజేశ్వర్, దోండి ప్రకాష్, ఉదయ్, ఖాందేష్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన అశోక్ గౌడు




**జనం వెలుగు, బాల్కొండ:–** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడు గురువారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో సంబందిత ఎన్నికల అధికారిణికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించాడు. ఈ కార్యక్రమంలో బండి నారాయణ, స్వాతి రాజేశ్వర్, రాజుల కృష్ణ, ఎల్లోల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**జనంవెలుగు, చిలిపి చేడ్:** చిలిపి చేడ్ మండలం చిట్కుల్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, కుకట్‌పల్లి హైదరాబాద్‌లోని శ్రీ శ్రీ హెూలీస్టిక్ ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది వారికి వైద్య సేవలు అందించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామంలో ఈ విధంగా ఉచిత వైద్య సేవలు అందించిన ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బందిని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిలుక మల్లేశం, మాజీ సర్పంచ్ భూమయ్య, మైనారిటీ అధ్యక్షులు అఖిల్, నాగరాజు, ప్రకాష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరసన - వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్



**జనంవెలుగు, నందిపేట:** వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నందిపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసేందుకు వెళ్లిన వీఆర్ఏలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తవుతున్నా, వీఆర్ఏల సమస్యల పరిష్కారంపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వీఆర్ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నం. 81, 85 ప్రకారం ఇప్పటికైనా వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని, అరెస్టు చేసిన వీఆర్ఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల వీఆర్ఏ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి ధర్నా



**జనంవెలుగు, నిర్మల్:–** బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్. విలాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని హామీ ఇస్తుందని, కానీ బీసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఇందుకోసం కుల గణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సంఘం నేత శ్రీనివాస చారి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో నిధులు కేటాయించి ఉపాధి అభివృద్ధికి ఉపయోగించాలని, వృత్తిదారులకు సబ్సిడీ రుణాలు అందించాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, అన్ని జిల్లాల్లో బీసీ భవనాలను నిర్మించాలని అన్నారు. వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్‌కు సమర్పించి, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఎస్. విలాస్, కామ్రేడ్ భూక్య రమేష్, ఎన్. శ్రీనివాస చారి, శ్రీనివాస వర్మ, కాల్వ నరసయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బేటి కో పడావో–బేటి కో బచావో



**జనం వెలుగు, బాల్కొండ:–** ఆడ పిల్లలను చదివిస్తు, ఆడ పిల్లలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదం డ్రులపై ఉందని బాల్కొండ ప్రత్యేక అధికారిణి రసూల్ భీ అన్నారు. మండల కేంద్రమైన బాల్కొండ ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం అంగన్ వాడి కేంద్రం ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. స్త్రీ, పురుషుల నిష్పత్తిలో దేశంలో కావచ్చు, లేదా రాష్ట్రంలో కావచ్చు మండలాల వారీగా కావచ్చు హెచ్చు తగ్గులపై చర్చించి ఆడ పిల్లలను సంరక్షించాలని, ఆడపిల్లలను చదివించాలని, ఆడ పిల్లలను ఎదగనివ్వాలని నినా దంతోగర్భవతులను, బాలింతలన, పిల్ల తల్లులను అందరిని పిలిపించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చామని ఆమె అన్నారు. ఆడపిల్లలకు, మగ పిల్లలకు సమానంగా విలువలతో కూడిన విద్యను, సంస్కారా న్ని అలవర్చాలని ఆమె అన్నారు. బాల్యవివాహాల వలన, బ్రూణహత్యల వలన కలిగే అనర్థాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఎపిఓ ఇందిరా అంగన్ వాడి